క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

పులివెందుల రూరల్ : పట్టణంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అంబకపల్లె రోడ్డు విస్తరణకు సంబంధించి కరెంటు లైన్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో అంబకపల్లెరోడ్డు, ఎఫ్‌ఓసీ ఫీడర్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కమలాపురం నగర కమిషనర్‌గా బీవీ నరసారెడ్డి



కమలాపురం : నగర పంచాయతీ కమిషనర్‌గా బీవీ నరసారెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నరసారెడ్డిని కమలాపురం కమిషనర్ (ఎఫ్ఏసీ)గా బాధ్య తలు అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కమలాపు రం నగర పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పనులు పూర్తి చేయడంతో పాటు స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. స్థానిక మున్సిపల్ సిబ్బంది ఆయన పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. ఇక్కడ కమిషనర్‌గా పని చేస్తున్న రాజశేఖర్ దీర్ఘకాలిక శెలవుపై వెళ్లారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

జమ్మలమడుగు : పట్టణంలోని 20వ వార్డులో బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ పట్టణ ఇన్‌చార్జి పొరెడ్డి మహేశ్వరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

లింగాల : మండలంలోని కామసముద్రం గ్రామానికి చెందిన వీఆర్ఏ కల్లూరు కేశవ(46) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీటీ త్రిభువన్‌రెడ్డి, వీఆర్‌ఓలు గ్రామానికి వెళ్లి మృతుడు కేశవకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.

మై డిజిటల్ వరల్డ్ తరగతులపై అవగాహన



బహుమతులను అందజేస్తున్న దృశ్యం

సింహాద్రిపురం : మండల సమీపంలోని కేజీబీవీలో మంగళవారం ప్రిన్సిపాల్ గురుదేవి ఆధ్వర్యంలో మై డిజిటల్ వరల్డ్ తరగతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం పురస్కరించుకుని విద్యార్థినులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. చేశారు. కార్యక్రమంలో కెజీబీవీ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

చెన్నూరు : కర్నూలు పట్టణంలోని రావూరి గార్డెన్ ఆవరణలో మత్స్యశాఖ, అలాగే ఆర్గానిక్ వారు సంయుక్తంగా ప్రాన్స్, అలాగే ఫుడ్ ఫెస్టివల్‌ను ఈనెల 3, 4, 5 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ తెలిపారు. మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం శర్మతో కలసి దీనికి సంబంధించిన పోస్టర్లను ఎంపీపీ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నవంబర్ 30 వరకు పోలీసు యాక్టు

కడప కోటిరెడ్డిసర్కిల్ : నవంబరు నెల 1వ తేదీ నుంచి 30 తేదీ వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటే 24 గంటల ముందు లిఖిత పూర్వకంగా పోలీసు వారికి అర్జీ ఇచ్చి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. అలా కానీ పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ



వేములలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేముల : వేములలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మంగళవారం రూ.6.87 కోట్ల పాడా నిధులతో నూతనంగా నిర్మించిన భవనాలను ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డిలతో కలసి ప్రారంభించారు. ముందుగా రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.28 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.48 లక్షలతో నిర్మించిన బల్క్‌మిల్క్ సెంటర్‌ను ప్రారంభించారు. అలాగే రూ.1.85 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.1.75 కోట్లతో నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. అక్కడ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విజిటర్స్ పుస్తకంలో సంతకం చేశారు. అక్కడి నుంచి సమీపంలోని కస్తూర్బా విద్యాలయ ప్రాంగణంలో రూ.2.06 కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా గంగాదేవి, జడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ శారద, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచ్ రామాంజనమ్మ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గౌస్‌పీరా, కోఆప్షన్ సభ్యులు మాపీరా, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సొసైటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు రాఘవరెడ్డి, రామసుబ్బారెడ్డి, రాధాకృష్ణయ్య, చలపతి, వెంకటశివారెడ్డి, గంగిరెడ్డి, మదార్‌వలి, పి.రమణ, ఎస్.గంగాధర, నాగభూషణం, కె.వెంకటరామిరెడ్డి, పుల్లారెడ్డి, డీలర్ గంగిరెడ్డి, గంగులయ్య, గంగాధర, జర్మియా, రాజన్న, నాగేష్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, చల్లా వెంకటనారాయణ కుటుంబాన్ని ఎంపీ పరామర్శించారు. ఇటీవల చల్లావెంకటనారాయణ తండ్రి చల్లా వెంకటయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆయన బచ్చయ్యగారిపల్లె గ్రామానికి చేరుకుని చల్లా వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆర్చి నిర్మాణ పనుల పరిశీలన



ఆర్చి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : పట్టణ పరిధిలోని క్రాస్ రోడ్డు సమీపంలో నగర ప్రవేశం వద్ద జరుగుతున్న ఆర్చి నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పరిశీలించారు. పనుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజల రాక పోకలను ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలన్నారు. అలాగే ఇతర అభివృద్ధి పనులపై కాంట్రాక్టర్లతో ఆరా తీశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభను జయప్రదం చేయండి

కమలాపురం : లౌకిక వాదం, ప్రజా స్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం బుధవారం కడప నగరం పాత బస్టాండులో జరిగే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనువాసులురెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కమలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1వ తేదీన కడప నగరంలో జరిగే సీపీఎం బహిరంగ సభకు మహామహులు వస్తున్నారని, పార్టీలకతీతంగా ప్రజలు హాజరై ఈ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



పులివెందులలో ర్యాలీని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ హాజీవలి, తదితరులు



లింగాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పులివెందుల టౌన్ : స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు విద్యార్థినులచే జాతీయ ఐక్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ హాజీవలి హాజరై ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, పీఆర్వో బాలనారాయణ, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనిత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలు ఐక్యతగా ఉండాలని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, పీహెచ్‌సీ డాక్టర్ సుభాషిణి, సీహెచ్ఓ శివరాం, హెల్త్ సూపర్‌వైజర్ కుసుమ కుమారి, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హౌసింగ్, తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి, పటేల్ జయంతి

వేంపల్లె : భారతదేశానికి ఎనలేని సేవలు చేసిన మహోన్నతులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఏఐసీసీ మాజీ సభ్యుడు ధృవకుమార్‌రెడ్డి కొనియాడారు. ఇందిరాగాంధీ వర్ధంతి, వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం 20 సూత్రాల పథకం ప్రవేశపెట్టి అమలు చేశారని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను తీసుకొచ్చారని తెలిపారు. అలాగే హైదరాబాద్, జునాఘడ్‌తో సహా 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, విశాల భారత దేశ నిర్మాణానికి కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి..

పులివెందుల రూరల్ : భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి వేలూరి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న హయాంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగనన్న మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర



ఎస్.ఉప్పలపాడుకు చేరుకున్న ఎంపీపీ శేఖర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న స్థానిక నాయకులు

జమ్మలమడుగు రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోవు ఎన్నికల్లో తిరిగి మళ్లీ సీఎం కావాలని ప్రొద్దుటూరు మండల ఎంపీపీ శేఖర్‌యాదవ్ మిత్ర బృందంతో ప్రొద్దుటూరు నుంచి కర్నూలు జిల్లా నందవరంలోని చౌడేశ్వరితల్లి ఆశీసులకోసం చేసే పాదయాత్ర మంగళవారం జమ్మలమడుగు మండలంలోని ఆదర్శ గ్రామమైన ఎస్.ఉప్పలపాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు టీబీహెచ్‌ఎల్‌సీ చైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి హనుమంతరెడ్డి వారికి స్వాగతం పలికి చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని, అలాగే వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున పోటీచేసే ప్రతి ఒక్క ఎమ్మెల్యే గెలిచి 175 సీట్లకు 175 సీట్లు సాధించాలని ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

కడప కార్పొరేషన్ : రహదారుల విస్తరణ ఆ తర్వాత జరిగే అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కేఎంసీ కమిషనర్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. మంగళవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆయన పలు ప్రాంతాలను పరిశీలించి, అధికారులు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాసాపేట రోడ్డులో డివైడర్లలో వీధి దీపాలు వెలిగించాలని, ఫుట్‌పాత్‌ల ముందు మొక్కలు నాటించాలన్నారు. దేవునికడప రోడ్డులో డ్రైనేజీ నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేయాలన్నారు. మాచుపల్లి జంక్షన్ పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. గోకుల్‌లాడ్జి– క్రిష్టా సర్కిల్ మార్గంలో ఆక్రమణలు తొలగించి, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. అంబేడ్కర్ సర్కిల్– వై జంక్షన్ మధ్యలో ఉన్న ఆక్రమణలను తొలగించాలన్నారు. వై జంక్షన్ నుంచి అప్సర సర్కిల్ వరకు జరుగుతున్న డ్రైనేజీ పనుల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. బుగ్గవంక ప్రహరీ పక్కన 40 అడుగులతో రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలన్నారు. కేసీ కెనాల్ పార్కు, రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. పార్కులో ఫుట్‌పాత్, బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



నరసింహారెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు

వేంపల్లె : స్థానిక మెయిన్ బజార్‌లోని ప్రాథమిక పాఠశాల (మెయిన్) ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్న సింగారెడ్డి నరసింహారెడ్డి సేవలు ఎనలేనిదని ఎంఈఓలు వీరారెడ్డి, స్టాలిన్ ఐజాక్‌లు తెలిపారు. మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతూ నరసింహారెడ్డి పాఠశాలకు సమయపాలన పాటిస్తూ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతే కాకుండా ఎస్టీయూ రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసేవాడన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ అనేదది సహజమైనదని, నా జీవితకాలం సగం సమయం సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సంగమేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించండి

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 600 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నాయకులు చంద్ర, సుబ్బారెడ్డిలు మంగళవారం ఆర్టీపీపీ సీఈ నాగరాజును కలిసి వినతిపత్రం అందించారు.

అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : అధికారులు స్థానిక అభివృద్ధి పనులపై దృష్టిపెట్టి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మంగళవారం స్థానిక మున్సిపల్ భవనంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ మాట్లాడుతూ వార్డులలో కౌన్సిలర్లు సూచించిన సమస్యలను, అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కౌన్సిలర్లు నాగిరెడ్డి, ఎరికలరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు డి. సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్‌రఫీలు పలు సమస్యలపై మాట్లాడారు. నిధులు వస్తున్నా వాటిని ఖర్చు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారన్నారు. కాగితాలపై ఖర్చులు చూపిస్తున్నారే కానీ ఎక్కడ ఏ పనిచేశారో తెలియడం లేదన్నారు. సమావేశంలో అజెండాలోని అంశాలపై చర్చించారు. వైస్ చైర్మన్‌లు జైబూన్నీ సా, చంద్రకళలు, కౌన్సిలర్లు లక్ష్మీఈశ్వరీ, హేమలత, భాస్కర్, పెన్నారషీద్, శివప్రసాద్, ఏఈ సురేష్‌బాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మధు కుమార్, ఆర్ఓ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే సీఎం లక్ష్యం



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక భాకరాపురం, నగరిగుట్ట అర్బన్ హెల్త్‌సెంటర్‌లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య నిపుణులచే వైద్య సేవలు అందిస్తుందన్నారు. వివిధ రకాల జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందిస్తున్నారన్నారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజుల్లా, కమిషనర్ నరసింహారెడ్డి, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, వివిధ రకాల జబ్బులకు సంబంధించిన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఐసీడీఎస్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందివ్వడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య లక్ష్యమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రాజీవ్‌నగర్ కాలనీ సచివాలయ పరిధిలోని పార్నపల్లె రోడ్డు, సరస్వతి విద్యామందిరం, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, సీనియర్ నాయకులు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

నల్లపురెడ్డిపల్లెలో ప్రభుత్వ బాలికల వసతి గృహం



మాట్లాడుతున్న వసతి గృహాల పర్యవేక్షణ అధికారి రామాంజనేయులు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లెలో నూతనంగా బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పులివెందుల ప్రాంత వసతి గృహాల పర్యవేక్షణ అధికారి రామాంజనేయులు తెలిపారు. నల్లపురెడ్డిపల్లెలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థినులతో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలు, గ్రామాల నుంచి నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ పాఠశాలకు వస్తుండటంతో వారికి ఇక్కడ వసతి గృహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సీఎం కార్యాలయం నుంచి ప్రత్యేక అనుమతులు మంజూరయ్యాయన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వసతిగృహ ఏర్పాటు విషయాన్ని తెలియజేశారు. ఈ వసతి గృహంలో చేరడానికి 150 మందికి అవకాశం ఉంటుందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయండి



ఆసుపత్రిలోని అదనపు గదులను పరిశీలిస్తున్న మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ జ్ఞానేశ్వరరావు

పులివెందుల రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవనంపైన అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ జ్ఞానేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలో నిర్మాణాలను సూపరింటెండెంట్ డేవిడ్ సెల్వరాజ్‌తో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. సుమారు రూ.8 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి అదనపు గదులను త్వరితగతిన పూర్తిచేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిసెంబర్ 25 నాటికి పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి భవనాలను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంతవరకు పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్ సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు. వర్కర్లను పెంచి పనులు వేగవంతం చేయాలన్నారు.

కార్మిక చట్టాలపై కేంద్రం తీరు హేయం



కమలాపురంలో ఏఐటీయూసి జెండా ఎగుర వేస్తున్న నాయకులు

కమలాపురం : కార్మిక చట్టాలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు హేయం అని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.సుభాషిణి తెలిపారు. మంగళవారం ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక క్రాస్ రోడ్డు వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్‌తో కలసి ఆమె ఏఐటీయూసీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన దేశ వాణిజ్య రాజధాని ముంబైలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం, ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వంతో పాటు కార్మిక వర్గ హక్కుల సాధన, పరిరక్షణే ధ్యేయంగా పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఏఐటీయూసి ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

ఎర్రగుంట్ల : కడప రోడ్డులోని ఆటో స్టాండ్‌లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.చాంద్‌బాషా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవీ సుబ్బారెడ్డిలు హాజరై జెండాను ఎగురవేసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ వయోపరిమితి పెంచాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ఉద్యోగ వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ద్రవిడ సురేష్ కోరారు. మంగళవారం నగరంలోని రారా గ్రంథాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలోని ఉద్యోగ నియామకాలు చేపట్టబోతున్నదన్నారు. ఉద్యోగ వయోపరిమితిని 45 ఏళ్లకు పెంచి నిరుద్యోగుల ఆశయాలకు ప్రాణం పోసి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు సి శివ నాగేంద్ర, ఎస్ కే మైనుద్దిన్, సహాయ కార్యదర్శులు బి సంజీవ్, నాగార్జున పాల్గొన్నారు.